చిరస్మరణీయుడు వైఎస్సార్

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని శనివారం మంత్రి ఉషశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని మంత్రి, విప్ కొనియాడారు.

- పలుచోట్ల వర్ధంతి కార్యక్రమాలు
- కొనసాగిన సేవా కార్యక్రమాలు


బ్రహ్మసముద్రం : వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, వైఎస్సార్ సీపీ నాయకులు


రాయదుర్గం: బళ్లారి రోడ్డు లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

బ్రహ్మసముద్రం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధతి సందర్భంగా శనివారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి మండ నాయకులతో కలిసి మంత్రి ఉషశ్రీచరన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. నేడు ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూడా ప్రజా సంక్షేమమానికి పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, వీరశైవలింగాయత్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి , రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు పూజ, అంజినమ్మ, శెట్టిగారి మంజునాథ్ , రంగప్ప, ఎంపీటీసీలు నాగలక్ష్మి, బూసప్ప, తిప్పేస్వామి, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిన్నా మల్లి, తిమ్మారెడ్డి, విజయ్, దేవపుత్ర తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: వర్ధంతిని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని వైఎస్సార్ పార్క్‌లో మహానేత విగ్రహానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షురాలు బిక్కి నాగలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శులు ఆంజనేయులు, జోసెఫ్ కిశోర్, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, ఎర్రిస్వామి, అక్కమాంబ ఆలయ కమిటీ చైర్మెన్ రాము, కిరీటి యాదవ్, బిక్కి హరి, కౌన్సిలర్ లక్ష్మన్న, అర్చన, కో ఆప్షన్ అఫ్జల్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్షావలి, వైస్ ఎంపీపీ కాంతమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కంబదూరు: వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు, జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నీలి శంకరప్ప, మండల కన్వీనర్ బాలరాజు, మండల సచివాలయాల కన్వీనర్ సాకే గంగాధర్, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేశ్, ఆకుల రామాంజి, ఉప సర్పంచు శ్యామంత్ రెడ్డి, నాయకులు మల్లారి వెంకటేశులు, విల్సన్, పవన్, రామస్వామి, అలీ, అబ్బాస్, ఫయాజ్, దాదు, రాజు, ప్రసాద్, రవికుమార్, బేల్దారి హనుమంతరాయుడు, వెంకటప్ప, క్రాంతి, బాబు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు మండల వ్యాప్తంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, జెడ్పీటీసీ రాధాస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, సర్పంచ్ మారుతేశ్వరి, సింగల్‌విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు అతావుల్ల. సచివాలయ మండల కన్వీనర్ రాము పాల్గొన్నారు.

శెట్టూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. పార్టీ మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు హరినాథ రెడ్డి, రామకృష్ణ, శ్యామ్ సుందర్, టైలర్ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

ఉరవకొండ: పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన ప్రజల మనిషి దివగంత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండతో పాటు మండలంలోని రాకెట్ల, ఆమిద్యాల, కౌకుంట్ల, చిన్నముస్టురు గ్రామాల్లో వైఎస్ రాజశేఖరర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించారు. పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, వైస్ ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ, కురుబ, కార్పోరేషన్ డైరెక్టర్‌లు వెంకటేష్, గోవిందు, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కరూర్ వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండల కేంద్రంతో పాటు గూళపాల్యం గ్రామాల్లో మహానేత వైఎస్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి స్వగ్రామం కొనకొండ్లలో ఎమ్మెల్సీ తనయుడు, జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు వై.భీమిరెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కొనకొండ్లతో పాటు వజ్రకరూరు, ఉరవకొండలో మహానేత విగ్రహానికి యువనేత భీమిరెడ్డి నివాళులర్పించారు.

కూడేరు: కూడేరు, ఇప్పేరు గ్రామాల్లో శనివారం మహానేత వైఎస్ వర్ధంతి వేడుకలను వైఎస్సార్ సీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు ఘనంగా జరపుకున్నారు. ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దేవా, సర్పంచు ఓబులేసు, ఎంపీటీసీ సభ్యులు శివలాల్ రెడ్డి, రమేష్, కో ఆప్షన్ సభ్యుడు సర్దార్, సొసైటీ అధ్యక్షుడు గంగాధర్, నేతలు తుప్పటి హరీష్, బైరెడ్డి రామచంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎర్రనాగప్ప, మంజునాథ్ రెడ్డి, నరేష్, శంకర్ నాయక్, క్రిష్టప్ప , భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులతో కలసి ఎంపీపీ పెద్దన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచులు సాలిబాయి, రామిరెడ్డి, రమేష్, సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, తిప్పేస్వామినాయక్, నాయకులు పాతన్న, పురుషోత్తంరాజు, నరసింహారెడ్డి, ఆంజనేయులు, పాండునాయక్, గాంగ్యానాయక్, నరిగన్న, శ్రీనివాస నాయక్, గోవిందరెడ్డి, తిప్పేస్వామి పాల్గొన్నారు.


కణేకల్లులో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


గుమ్మఘట్ట: వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మరణం లేని మహానేత వైఎస్సార్

రాయదుర్గం: మరణం లేని మహానేత వైఎస్సార్ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని శాంతినగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలీబాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, కోఆప్షన్ దిలవర్‌బాషాతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి ద్విచక్రవాహనాలపై ర్యాలీగా వచ్చి స్థానిక ఏరియా ఆస్పత్రి వద్ద రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైరపర్సన్ కాపు భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో విప్ కాపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ కాపు విలేకరులతో మాట్లాడారు.. తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ బతికే ఉన్నారన్నారు. మహానేత ఆశయాలను పుణికిపుచ్చుకుని పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

డి హీరేహాళ్ లో..

డి హీరేహాళ్ మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బోజరాజ్‌నాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: 19వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని స్కూల్ వద్ద కౌన్సిలర్ శారదదేవి, వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం వైఎస్సార్ సర్కిల్‌లోని దివంగత నేత రాజన్న విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవరెడ్డి, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు బోర్‌వెల్ నాగిరెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రేకులకుంట శివారెడ్డి, ఉడేగోళం సర్పంచ్ ఉలుగప్ప, ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, గుమ్మఘట్ట మండల మాజీ కన్వీనర్ బోయ మంజునాథ, ఎంపీటీసీలు అరుణ్ కుమార్, మఠం సురేష్, నాగిరెడ్డి పల్లి ముక్కణ్ణ, కెంచానపల్లి బుజ్జి, కాశీపురం తిమ్మప్ప, ఆవులదట్ల నారాయణ నాయక్, జుంజురాంపల్లి హనుమంతరాయుడు , కొల్లప్ప, మఠం నగేష్ , మలకాపురం నాగరాజు, గోపాల్ , వీరాపురం ఆంజనేయులు, బేలోడు రామాంజినేయులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని టి.వీరాపురం గ్రామంలోవి వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి జెడ్పీటీసీ మల్లికార్జున నివాళులర్పించారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, గోవిందవాడ, గోనేహాళ్ క్రాస్‌లో వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు శనివారం క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ పరమేశ్వర, కృష్ణ, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, కోటేశ్వరరెడ్డి, జయరామ్‌రెడ్డి, ఈరన్నగౌడ్, నాయకులు ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వన్నూరుస్వామి, జి.ఎం నాయుడు, వెంకటేశులు, ఫోటో బసవరాజు, బుజ్జి, నబీసాబ్ పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, కళేకుర్తి సర్పంచు భాస్కర్‌రెడ్డి, కణేకల్లు వైస్ సర్పంచు నబీషా, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, నాయకులు డాక్టర్ సోమన్న, కళేకుర్తి జయరామిరెడ్డి, ఉషారాణి, వన్నూరమ్మ, పాటిల్ కేశవరెడ్డి, రాజారెడ్డి, ప్రకాష్, ఆర్కే బద్రీ, పుల్లంపల్లి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: గుమ్మఘట్ట, పూలకుంట, ఆర్.కొత్తపల్లి,గొల్లపల్లి గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎస్సీ సెల్‌రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు కేఎం రాజు పాల్గొన్నారు.


కళ్యాణదుర్గం: వైఎస్సార్ పార్క్‌లో మహానేత విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు


కళ్యాణదుర్గం: ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్డు పంపిణీ చేస్తున్న నాయకులు


కంబదూరు: ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేస్తున్న నాయకులు


కుందుర్పి: జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


శెట్టూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం


ఉరవకొండ: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఉరవకొండ: మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువనేత భీమిరెడ్డి


వజ్రకరూరు: గుళపాళ్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న నాయకులు


బొమ్మనహాళ్: ఉద్దేహాళ్‌లో నివాళుల్పరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


రాయదుర్గం రూరల్:74 ఉడేగోళంలోని వైఎస్సార్ సర్కిల్‌లో..


రాయదుర్గం: డి హీరేహాళ్‌లో నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బెళుగుప్ప: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ పెద్దన్న, ఇతర నాయకులు


కూడేరు: వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ, పార్టీ నేతలు

క్లుప్తంగా

మార్మోగిన ఆంజన్న నామస్మరణ


అలంకరణలో బసాపురం ఆంజనేయుడు

కూడేరు: శ్రామణ మాసం మూడో శనివారాన్ని పురస్కరించుకుని మండలంలోని బసాపురం, ముద్దలాపురం,కలగళ్ల, కొర్రకోడు, కడదరకుంట, అంతరగంగతో పాటు మరికొన్ని గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు .ఈ సందర్భంగా భక్తుల నోట ఆంజన్న నామస్మరణ మార్మోగింది. ఆంజనేయుడికి అర్చకులు క్షీరాభిషేకం చేసి ఆకుపూజ కట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

నాగప్రతిమలకు పూజలు

కూడేరు: శ్రావణ మాసం మూడో శనివారాన్ని పురస్కరించుకుని కూడేరు, కరుట్లపల్లి, ముద్దలాపురం, జల్లిపల్లి, పి.నారాయణపురం, గొటుకూరు, కమ్మూరు, అంతరగంగ, కలగళ్ల, మరుట్ల తదితర గ్రామాల్లో నాగ ప్రతిమలకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సల్లంగా చూడయ్యా అంటూ వేడుకున్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు


పూజల్లో పాల్గొన్న భక్తులు


అలంకరణలో వేంకటేశ్వరుడు

కళ్యాణదుర్గం: పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వరాలయంలో శనివారం శ్రావణ మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏడు శనివారాల వ్రతాల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

రాయదుర్గం రూరల్: శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా మండలంలోని అవులాపురం ఆంజనేయస్వామి ఆలయం, చదం గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయంతో పాటు మల్లాపురం గ్రామ సమీపంలో విప్రమలై కొండల్లో వెలిసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు


పూజలందుకున్న రాఘవేంద్రస్వామి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన రాఘవేంద్ర స్వామి ఆలయంలో రాధనోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు ఆలయంలో స్వామి ఉత్తర ఆరాధన ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రాఘవేంద్ర స్వామి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ నిర్వహించి సాయంత్రం భజన కార్యక్రమం, ప్రాకారోత్సవం చేపట్టారు.

మండల సమావేశం రేపు

విడపనకల్లు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కరణం పుష్పావతి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీ ఓ శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలన్నారు.

'యూరియా కొరత లేదు'

బొమ్మనహాళ్: ఎటువంటి పరిస్థితుల్లో రైతులకు యూరియా కొరత ఉండదని వ్యవసాయాధికారి సాయికుమార్ తెలిపారు. శనివారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో, ప్రైవేట్ ఫర్టిలైజర్స్‌లో ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో అసరమైన యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. వరి నార్లు వేసుకున్న రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందుబాటులో యూరియా ఉందన్నారు. మండలంలో ఎక్కడా యూరియా కొరత లేకుండా రైతులందరికీ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ డీలర్లు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

డీఈఓకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ


డీఈఓ సాయిరామ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాప్తాడురూరల్: ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై బెంగళూరులో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్న డీఈఓ సాయిరాంను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. డీఈఓ సతీమణి ఉమతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

బ్రహ్మసముద్రం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం బ్రహ్మసముద్రం మండలంలోని తిప్పయ్యదొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్ వాడీ కేంద్రాలు ఓ వరమని అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు ఇంటి వద్దకే నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేస్తోందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో పాల్గొని గర్భిణులను ఆశీర్వదించి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి, సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న, జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఆర్టీటీ ఏటీఎల్ భాషా, సీఓ రామకృష్ణ, సర్పంచ్ పూజ, తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ దాసానాయక్, ఎంఈఓ ఓబుళపతి ఎంపీటీసీలు నాగలక్ష్మి, బూసప్ప, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు

కంబదూరు: మాతా శిశు సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పోషకాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకునేవిధంగా మెనూ అమలు చేస్తుందని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి అన్నారు. శనివారం మండలంలోని నూతిమడుగు గ్రామంలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాల్లో పీడీ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం పాలు, గుడ్లు, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోందన్నారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ ప్లస్ ద్వారా కలిగే లాభాలపై పీడీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచు రామలక్ష్మమ్మ, సూపర్‌వైజర్ లక్ష్మిదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు


వర్షం కోసం ముస్లింలతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్న విప్ కాపు

రాయదుర్గం: రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని ముస్లింలు రాయదుర్గం పట్టణం కణేకల్లు రోడ్డులోని ఈద్గా వద్ద శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారితో పాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొని ప్రార్థనలు చేపట్టారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విప్ కాపు మాట్లాడారు.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదని, ఈ కారణంగా పంటలు ఎండిపోయో దశకు చేరుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కరుణామయుడైన అల్లాను ప్రార్థించడం వల్ల వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయనే సంపూర్ణమైన విశ్వాసంతో ముస్లిం, మైనార్టీలతో కలసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు. విప్ వెంట వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, గోల్డ్ ఇస్మాయిల్, గోల్డ్ ఘనీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నేషనల్ అరబిక్ కళాశాల విద్యార్థులకు ప్రవక్త బోధన నియామవళిపై విప్ కాపు బోధిచారు. హాస్టల్‌లో వసతి, సౌకర్యాల పై ఆరా తీశారు.

'నాడు-నేడు' పనులు త్వరగా పూర్తి చేయండి

కణేకల్లు: మన బడి 'నాడు-నేడు' పనులను త్వరగా పూర్తిచేయాలని ఎంఈఓలు వెంకటేషబాబు, ఆర్.భవానిశంకర్ సూచించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం 'నాడు-నేడు' పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు శంకర్ మాట్లాడుతూ 'నాడు-నేడు' పనులను నియమ నిబంధనల మేరకు నాణ్యతతో చేపట్టాలన్నారు. హెచ్‌ఎంలు నాడు-నేడు పనులను బాధ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలు జీఎం, గోల్డ్‌మెడల్‌వే కొనుగోలు చేయాలని, వేరే కంపెనీలవీ కొనుగోలు చేయొద్దన్నారు. కొనుగోలు చేసిన ప్రతి సామాగ్రి బిల్లులు తప్పక ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జేఈ మంజునాథ, సీఆర్పీ రాజేష్ పాల్గొన్నారు.

చిరుత సంచారంపై భయాందోళన వీడండి

సాక్షి ఎఫెక్ట్..

కూడేరు: చిరుత సంచారం పట్ల భయాందోళన వద్దని..అది ఒకే చోట ఉండదని గంటకు 70 నుంచి 100 కిలో మీటర్ల దూరం వెళుతూ ఉంటుందని ఫారెస్ట్ డిప్యూటీ రైంజ్ ఆఫీసర్ హుసేనప్ప తెలిపారు. మండలంలోని పి.నారాయణపురం, కరుట్లపల్లి, తిమ్మాపురం అటవీ ప్రాంతాల్లో సోమ , మంగళవారాల్లో చిరుత సంచరించింది. పి.నారాయణపురంలో సాయి అనే రైతు పొలంలో ఉన్న కుక్కలపై దాడి చేసి చిరుత చంపేసింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వణికి పోయారు. ప్రజల భయాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం సాక్షి దినపత్రికలో 'చిరుత సంచారం' అనే శీర్షికనతో కథనం వచ్చింది. స్పందించిన ఫారెస్టు డీఆర్వో , సెక్షన్ ఆఫీసర్ దామోదర్, తహసీల్దార్ శేషారెడ్డి శనివారం పి.నారాయణపురం గ్రామానికి వెళ్లి చిరుత సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించారు. రైతులు, గ్రామస్తులతో మాట్లాడారు. ఎవరూ భయపడవద్దని.. ఇదే ప్రాంతంలో స్పెషల్ పార్టీ సిబ్బంది మూడు రోజులు పాటు వాహనంతో నిఘా పెడతారన్నారు. చిరుత కనిపిస్తే ఇక్కడ నుంచి తరలించేందుకు చర్యలు చేపడతారని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసన్నకుమార్, వీఆర్వో సాయి, ఫారెస్టు స్పెషల్ పార్టీ సిబ్బంది వాల్యా నాయక్, రాము, నాగేంద్ర పాల్గొన్నారు.


02యుకేడి304ఏ- రైతులతో మాట్లాడుతున్న డిప్యూటీ రైంజ్ ఆఫీసర్ హుసేనప్ప

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

శెట్టూరు: రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని ఏడీఏ యల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ సూచించారు. శనివారం మండలంలోని అయ్యగార్లపల్లిలో రైతు మల్లయ్య పొలంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైస్ టీలర్స్ ప్రత్యేకంగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. పొలం పరిసరాల విశ్లేషణ, ఆకు కత్తిరింపు, నేల స్థితి, వాతావరణం, శత్రు పురుగులు, మిత్ర పురుగులపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో మాజీ డీడీఏ రంగస్వామి, రైతులు, మండల వ్యవసాయ అధికారి సంధ్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటరు జాబితా

కూడేరు: ఓటరు జాబితా పక్కాగా ఉండేలా చూడాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎలక్టరోల్ రిటర్నింగ్ అధికారి) శంకరయ్య బీఎల్ఓలకు సూచించారు. 2022 ఏడాదికి సంబంధించి ఫోటోస్ సిమిలర్ ఎంట్రీ వెరిఫికేషన్ జరిగింది. వాటికి సంబంధించి మళ్లీ మండల వ్యాప్తంగా రీ వెరిఫికేషన్‌ను బీఎల్ఓలు చేపడుతున్నారు. శనివారం కూడేరులో జరుగుతున్న రీ వెరిఫికేషన్ ఆయన తనిఖీ చేశారు. నియోజకవర్గంలో రెండు చోట్ల ఓటు హక్కు ఉన్న వారిని విచారించి ఒక చోట ఉంచేలా వారితో సంతకాలు చేయించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషా రెడ్డి, ఆర్ఐలు, వీఆర్వోలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.